గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 27-08-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-08-27 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-08-28 | 2021-08-29 | 2021-08-30 | 2021-08-31 | 2021-09-01 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 18.0 | 20.0 | 4.0 | 6.0 | 5.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 35.7 | 35.4 | 35.5 | 33.6 | 33.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.6 | 25.7 | 26.0 | 26.3 | 25.9 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 79 | 77 | 80 | 83 | 83 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 43 | 53 | 46 | 52 | 62 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 12.0 | 14.0 | 13.0 | 12.0 | 14.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 268 | 270 | 270 | 270 | 270 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 34-36 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

రైతులు ఆగష్టు మాసంలో ప్రత్యామ్నాయ పంటలను విత్తుకోవాలి. దీనికి గాను కంది, ఆముదము, సజ్జ, కొర్ర, అనప, అలసంద గోరుచిక్కుడు వంటి పంటలను విత్తనశుద్ధి చేసి నేలలో తేమ ఉన్నట్లయితే విత్తుకోవాలి

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగలో రసం పీల్చు పురుగులు నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా. / లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | ప్రస్తుత వాతావరణంలో వరిలో సుడిదోమ ఆశించే అవకాశం వుంది. నివారణకు బుప్రొఫెజిన్ @ 1.5 మి.లీ. (లేక) ఇతోఫెన్ ప్రాక్స్ @ 2 మి.లీ. (లేక) డైనోటేఫ్యురాన్ @ 2.5 మి.లీ./లీ. (లేక) ఐసోప్రోథయోలిన్ @ 1.5 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. దోమ తీవ్రత అధికంగా ఉంటె పైమెట్రోజిన్ @ 0.6 మి.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేయాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వేరుశనగ పంటలో పొగాకు లద్దెపురుగు ఎక్కువయ్యి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ 1.5 – 2 గ్రా. లీ. నీటికి చొ.న. కలిపి సాయంత్రం వేళల్లో పిచికారి చేసుకోవాలి. |
| వేరుశనగ | ప్రస్తుత వాతావరణంలో వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా. /లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • ప్రస్తుతం జొన్న మరియు మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ఫిరమోన్ ఎరలు ఎకరాకు 10 చొప్పున అమర్చుకొని బుట్టకు 10 పురుగులు కనిపించిన వెంటనే నివారణగా • బాల్య దశలో ఉన్న మొక్కలపై మొదటి మరియు రెండవ దశ లార్వాల నివారణగా వేప నూనె 5 మి.లీ./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. • మూడవ మరియు నాల్గవ దశ లార్వాల నివారణగా థయోడికార్బ్ 2 గ్రా./లీ. నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| బొప్పాయి | • జామ మరియు బొప్పాయిలో పండు ఈగ ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మిథైల్ యుజనాల్ ఎరలు ఎకరాకు 8 చొ.న తోటలలో అమర్చుకొని పురుగును నియంత్రించుకోవాలి. • పండు ఈగతో పాడయి రాలిపోయిన కాయలను పోగు చేసి చెత్తతో కాల్చివేయాలి. జామ పండ్ల గుజ్జును పళ్ళెంలో వేసి, ఈగలకు ఎరలుగా పెట్టాలి. పళ్ళెంలో కొద్దిగా క్రిమి సంహారక మందును కూడా గుజ్జుతో పాటు కలపాలి. |
| టమోటా | • ప్రస్తుత వాతావరణం టమోటలో సూది పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా స్పైనోసాడ్ 0.3 మి. లి.(లేక) లార్విన్ 1 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుత వాతావరణం టమోటలో ఆకు మాడు తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా మాంకోజెబ్ 3 గ్రా. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) ప్రొపికోనజోల్ 1 మి. లీ./ లీ. నీటికి కలిపి 15 రోజుల వ్యవధితో 3 లేక 4 సార్లు పిచికారి చెయ్యాలి. • వర్ష సూచన ఉన్నందున టమోట పంటలో బాక్టీరియా ఆకుమచ్చ తెగులు (లేక) ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా కాపర్ హైడ్రాక్సైడ్ (కొసైడ్) 2.5-3 గ్రా./లీ. నీటికి చొ.న కలిపి పిచికారి చెయ్యాలి. |